PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 289 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- సోమవారం 14 అక్టోబర్ 2024

## ధాన్యం 'కొలత'లతో కొత్త చిక్కులు!




## హరీష్ రావుకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్..







# అందరినీ కలిపిన 'అలయ్ బలయ్'..!!

**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్య నేతలంతా ఒకే వేదిక మీదకు వచ్చారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమం ఈ ఏడాది నిర్వహించారు. 4 రాష్ట్రాల గవర్నర్లతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నారు. తెలంగాణ సాంస్కృతిక బృందాలతో అతిథులను ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమంలో అందరూ ఒక తాటికి వచ్చి కలిసి పని చేసేందుకు ఉపయోగపడిందని పేర్కొన్నారు.అలయ్ బలయ్ లో భాగంగా తెలంగాణ సంప్రదాయ వంటలతో భోజన ఏర్పాట్లు చేశారు.. అతిథుల కోసం 150 రకాల వంటకాలు ఏర్పాటు చేసారు. అలయ్ బలయ్ స్ఫూర్తితోనే తెలంగాణ జేఏసీ ఏర్పాటు అయిందని ముఖ్యమంత్రి రేవంత్ గుర్తు చేశారు. కానీ అలయ్ బలయ్‌తో గవర్నర్ దత్తాత్రేయ అందర్నీ ఒక తాటిపైకి తీసుకు వచ్చారన్నారు. అలయ్ బలయ్ కార్యాక్రమం తెలంగాణ సంస్కృతిని కాపాడే మంచి కార్యక్రమం అని ఆయన అభివర్ణించారు. గత 19 ఏళ్ళ నుంచి ఈ కార్యక్రమాన్ని గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహిస్తున్నారన్నారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించటం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి సంబంధించిన కార్యక్రమం కావడంతో కాంగ్రెస్ పార్టీలోని నేతలమంతా తరలివచ్చినట్లు రేవంత్ వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. సమైక్యత వారధుల నిర్మాణం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. పండుగలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు సామాజిక ప్రాధాన్యత కూడా ఉందన్నారు. సమైక్యత అంటే అందరూ ఒకేమాట మీద నిలబడటమే కాదు.. ఇతరుల ఇష్టాలను సైతం గౌరవించటమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ, ఉత్తరాఖండ్ గవర్నర్, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

## ఆ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చీకటి ఒప్పందం: బండి సంజయ్



**వికారాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చాలా దుర్మార్గమైనదని కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక ఎన్నికలను తప్పించుకునే ధోరణిలో ప్రభుత్వం ఉందంటూ దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేశారు.. అది ఏమైంది?. మళ్లీ గణన ఎందుకు..? ఆ రిపోర్ట్ వాళ్లు బయట పెట్టలేదు. ఈ ప్రభుత్వం బయట పెట్టలేదు. ఈ రెండు పార్టీల మధ్య జరిగిన చీకటి ఒప్పందం ఏంటి..?" అంటూ బండి సంజయ్ నిలదీశారు."కుల గణన సర్వే ఫేక్. స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామని గ్రహించి తప్పించుకునే ధోరణిలో ప్రభుత్వం ఉంది. రూ.150 కోట్ల రూపాయలతో కుల గణన సర్వే అంటూ ప్రభుత్వం డైవర్షన్ చేస్తోంది. ఆనాటి సమగ్ర కుటుంబ సర్వే ఎందుకు బయటపెట్టడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏంటి..?" అని బండి సంజయ్ ప్రశ్నలు గుప్పించారు.

## కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి..

## ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే.. కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):**కలుషిత తాగునీరు తాగి సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు మరణించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతపై మండిపడ్డారు. తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసిందని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్ట్రమంతటా తాగు నీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును కూడా రేవంత్ సర్కార్ సరిగ్గా నిర్వహించలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజీవన్ రావుపేటలో కలుషిత నీటి సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కేటీఆర్

వివరాలు 2లో

## ఫ్లెక్సీ వార్.. కొండా సురేఖ వర్సెస్ రేవూరి



**వరంగల్:అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** గీసుకొండ పీఎస్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మండలంలోని ధర్మారంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ వర్గీయుల మధ్య వివాదం చోటుచేసుకుంది.దసరా పండుగను పురస్కరించుకొని ధర్మారంలో కొండా వర్గీయులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ఫొటో లేదని రేవూరి వర్గీయులు నిరసన తెలిపారు. ఈ క్రమంలో ఫ్లెక్సీని ధ్వంసం చేశారని రేవూరి వర్గీయులపై కొండా అనుచరులు దాడి జరిపారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గీసుకొండ పోలీసులు కొండా వర్గానికి చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. గీసుకొండ పీఎస్‌కు వచ్చిన మంత్రి కొండా సురేఖ.. సీఐ సీటులో కూర్చొని కార్యకర్తలను ఎందుకు అరెస్ట్ చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్‌స్టేషన్‌కు కొండా సురేఖ వర్గీయులు భారీగా చేరుకున్నారు. అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. దీంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. గీసుకొండ వివాదంపై స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి.. ఇక్కడి వ్యవహారం ఇప్పటికే అధిష్టానం దృష్టికి వెళ్లింది. పార్టీ వర్గాలతో మాట్లాడి తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. పార్టీ అంతర్గత వ్యవహారం కాదు.. స్థానికతకు సంబంధించిన ఇష్యూ.. ఎవరు తొందరపడినా పార్టీకే నష్టం.. సమన్వయం పాటించడం మంచిందని రేవూరి అన్నారు.



## బాబా సిద్ధిఖీ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి : రాహుల్

**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):**మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రాహుల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సిద్ధిఖీ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.ఈ హత్య ఘటన మహారాష్ట్రలో శాంతిభద్రతల క్షీణతకు నిదర్శనమని రాహుల్ పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. సిద్ధిఖీ హత్య బాలీవుడ్ చిత్రసీమలోనూ తీవ్ర విషాదం మిగిల్చింది.

## కుల గణన తర్వాతే తెలంగాణలో స్థానిక ఎన్నికలు..!




## రేవంత్ రెడ్డిని తీసుకొస్తా. కేసీఆర్ను తీసుకురా..హరీశ్ రావుకు జగ్గారెడ్డి సవాల్




## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త..

**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):**

రైతుల బోరు బావులకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందుకోసం ఎనర్జీ పాలసీపై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.'ఈ సోలార్ పంపు సెట్లతో రైతులకు కరెంట్ ఖర్చు ఉండదు. మిగిలిన విద్యుత్ను గ్రిడ్కు సరఫరా చేయడం వల్ల అదనపు ఆదాయం వస్తుంది. పంట, పవర్తో రైతులు అదనపు లాభం పొందేలా కొన్ని గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టులు చేడతాం' అని ఆయన ప్రకటించారు.



# కుల గణన తర్వాతే తెలంగాణలో స్థానిక ఎన్నికలు..!

**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు అనే దానిపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో స్థానిక సంస్థల పదవీ కాలం పూర్తి అయ్యింది.2019 జనవరిలో గ్రామ పంచాయతీలకు, అదే ఏడాది మే నెలలో జిల్లా పరిషత్, మండల పరిషత్లకు ఎన్నికలు జరిగాయి. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవీ కాలం పూర్తి కావడంతో, ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ తరుణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ..స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు అనే దానిపై ఒక క్లారిటీ ఇచ్చారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దసరా పండుగ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో సామాజిక,




రాజకీయ, ఆర్థిక సర్వే కోసం జీవో 18ను తీసుకొచ్చామని చెప్పారు. ఈ సర్వే 60 రోజుల పాటు (రెండు నెలలు) కొనసాగుతుందని తెలిపారు. బీసీ కుల గణనను పూర్తిగా సేకరించిన తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు (గ్రామ పంచాయతీ ఎన్నికలు) జరుగుతాయని పేర్కొన్నారు. కుల గణన ప్రక్రియలో రాష్ట్ర ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. కుల గణన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించిందని, 60 రోజుల వ్యవధిలో ప్రతి ఇంటి వివరాలను సేకరించే విధానాన్ని ఖరారు చేసినట్లు వెల్లడించారు.కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు అని మంత్రి పొన్నం క్లారిటీ ఇవ్వడంతో రెండు నెలల తర్వాత ఎన్నికలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని భావిస్తున్నారు.

# రేవంత్ రెడ్డిని తీసుకొస్తా. కేసీఆర్ను తీసుకురా..హరీశ్ రావుకు జగ్గారెడ్డి సవాల్

**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** రుణమాఫీపై ఎల్లిగాడు మల్లిగాడు కాకుండా నేరుగా రేవంత్ రెడ్డి, కేసీఆర్ చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి అన్నారు.రుణమాఫీపై చర్చకు సిద్ధమా అని హరీశ్ రావును సవాల్ చేశారు. తాను ముఖ్యమంత్రిని ఒప్పించి తీసుకు వస్తానని, కేసీఆర్ను ఒప్పించి హరీశ్ రావు తీసుకు రావాలన్నారు. ఇరువురి మధ్య అక్కడో ఇక్కడో చర్చకు భయమైతే సిద్దిపేటలో కూడా సిద్ధమన్నారు. దసరా వేడుకల్లో పాల్గొన్న ఆయన సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ ఓటమి అనేక పాటలు నేర్పిస్తుందని, తాను ఓడినా తన భార్యకు కార్పొరేషన్ పదవి వచ్చిందన్నారు.రేవంత్ రెడ్డి పిలిచి ఆయన కోటాలోనే తన భార్య నిర్మలకు పదవిని ఇచ్చినట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో తన భార్య నిర్మల ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉందన్నారు. ఏ



పండుగ వచ్చినా తాను సంగారెడ్డిలో ముందుండి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. జగ్గారెడ్డి బలహీనుడు కాదని అదిరేటోడు.. బెదిరేటోడు కాదని, ఒక ఫైటర్ అన్నారు. 1995లో ఓ సమయంలో రిగ్గింగ్ చేశానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వేలాదిమందితో పోలీస్ స్టేషన్ను ముట్టడించానన్నారు. ఎంత తోపులమైనా సరే కాటికి వెళ్లక తప్పదన్నారు.రుణమాఫీకి సంబంధించి తాము పబ్లిసిటీ దగ్గర ఫెయిల్ అయ్యామన్నారు. బీఆర్ఎస్ మాత్రం పబ్లిసిటీ దగ్గర పాస్ అయిందని వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని తాము చెబుతూనే ఉన్నామని, కానీ హరీశ్ రావు మాత్రం అసత్య ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. ఆర్థిక శాఖను కేసీఆర్ దివాళా పరిస్థితికి తెచ్చారని ఆరోపించారు. తొమ్మిదిన్నర బీఆర్ఎస్ పాలనలో రుణమాఫీ చేయలేకపోయారని విమర్శిం చారు. రుణమాఫీ జరగని రైతుల వివరాలను తీసుకురావాలంటూ అధికారులను సీఎం ఆదేశించినట్లు జగ్గారెడ్డి చెప్పారు.

# ధాన్యం 'కొలత'లతో కొత్త చిక్కులు!

- గింజను బట్టి బోనస్‌కు ఎంపిక
- నిరంతర పర్యవేక్షణకు కమిటీలు
- ధృవీకరణలో ఈక్రాప్ పత్రాలే ప్రామాణికం
- ఒకటికి రెండు సార్లు గింజల పరీక్ష

**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయరంగంలో అధునాతన సాంకేతిక అందుబాటులోకి వస్తున్నా వాటి పట్ల రైతుల్లో అవగాహణ కల్పించటంలోనే తగిన వేగం అందుకోలేక అధికార యంత్రాగం ఆపసోపాలు పడుతోంది. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు అందించటంలో వెనుకబడుతోంది. రాష్ట్రంలో తొలిసారి ధాన్యం గింజల కొలతల ప్రక్రియ రైతుల్లో భయాలను పుట్టిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో నేలల స్వభావం ,వాతావరణం తదితర అంశాల వల్ల ధాన్యం గింజ సైజులో కొద్దిగా మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని , అటువంటి రకాలను సన్నధాన్యంగా గుర్తించకపోతే నష్టపోతామన్న సందేహాలు రైతులనుంచి వ్యక్తమవుతున్నాయి.బియ్యం గింజల కొలతల ప్రక్రియ పట్ల వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖలకు చెందిన వాటిలో ఏవి ఇంతవరకూ రైతుల్లో సరైన అవగాహన కల్పించలేకపోయాయి. రాష్ట్ర వ్యవసాయరంగం చరిత్రలో ఇప్పటివరకూ ధాన్యానికి కనీస మద్దతు ధరలు ..వాటి గ్రేడ్‌లను బట్టి నిర్ణయిస్తూ వచ్చారు. ఏగ్రేడ్ ,కామన్ గ్రేడ్ రకాలుగానే ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తూ వస్తోంది. ఏ గ్రేడ్ రకానికి కామన్ గ్రేడ్ కంటే 20రూపాయల మేరకు అధికంగా ధర చెల్లించేవారు. ఇక సన్నరకం ధాన్యం అయినా , దొడ్డు రకం ధాన్యం అయితే ఇదే గ్రేడ్‌ల కిందే కొనుగోలు జరిగేవి.సన్నరకం ధాన్యం అధికంగా ప్రైవేటు వ్యాపారులే కాస్తో కూస్తో అధికంగా ధర చెల్లించి కొనుగోలు చేస్తుండటంలో ఈ రకం ధాన్యం కూడా ధాన్యం సేకరణ కేంద్రాలకు తక్కవగానే వచ్చేది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సన్నరకాల వరిసాగును ప్రోత్సహిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సన్నరకాలు పండించే రైతులకు క్వింటాలకు రూ.500 బోనస్ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ రకాలకు రూ.2300 ధరను ప్రకటించింది.కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే ధరలతో కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని సేకరిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బిపిటి ,ఆర్ఎన్ఆర్, 15048, హెచ్ఎంటిసోనా , జై శ్రీరాం తదితర 33వరిరకాలను సన్నరకం ధాన్యాలుగా గుర్తించి ఆ మేరకు ఈ రకాలకు మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ ప్రకటించింది.**క్యాలిపర్స్ ద్వారా బియ్యం గింజ కొలత:** చిన్న చిన్న వస్తువుల కొలతలు నిర్ధారించే కాలిపర్స్ సాయంతో సన్నధాన్యం గుర్తింపు ప్రక్రియను చేపట్టనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.గ్రెయిన్ కాలిపర్స్ ద్వారా ఈ కొలతలను నిర్వహించనున్నారు. రైతులు బస్తాల్లో తెచ్చిన ధాన్యం నుంచి పరీక్ష నిమిత్తం పది గింజలను తీసుకుంటారు .ఈ గింజల పొట్టు తీసిన తర్వాత బియ్యం గింజను గ్రేయిన్ కాలిఫర్స్



సాయంతో కొలత వేస్తారు .గింజ పొడవు 6 మిల్లీమీటర్లు మించరాదు. అదే విధంగా గింజ వెడల్పు 2మి.మి మించకుండా ఉంటే వాటిని సన్నరకంగా పరిగణిస్తారు. బియ్యం గింజ పొడవు వెడల్పు నిష్పత్తి 2.5 కటే ఎక్కువ ఉంటే వాటికి ప్రాధాన్యత ఇస్తారు. బియ్యంలో తేమ కూడా 17శాతం లోపే ఉండాలి. ఈ పరీక్షలకు నిలిచిన ధాన్యం మాత్రమే సన్నరకంగా ఎంపిక చేసి వాటికి మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ కలిపి మొత్తం రూ.2820 ప్రభుత్వం ఆ రైతుకు చెందిన బ్యాంకు ఖాతాకే నిధులు జమ చేస్తుంది.**సమస్యల పరిష్కారిని కమిటీలు:** రాష్ట్రంలో తొలిసారి సన్న రకం ధాన్యం సేకరణను ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతుండటంతో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతై వాటిని వెంటనే పరిష్కరించేందకు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. మండల స్థాయిలో కమిటీలను నియమించింది. తాసిల్దార్ , ఎంపిడివో, ఎస్ఐ, ఏఈవో, ఐకెపి ఎపిఎంవో, పిఏసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, మెప్మా సిఈవోలను ఈ కమిటీల్లో సభ్యులుగా నియమించింది. ఈ కమిటిలకు ఇప్పటికే ప్రాధమిక స్థాయిలో అవగాహణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు.**ఈక్రాప్ రికార్డులే ప్రామాణికం:** రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ కింద అన్ని రకాల పంటలు కలిపి మొత్తం కోటి 29లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగులోకి వచ్చాయి. ఇందులో 65.49లక్షల ఎకరాల్లో వరి సాగులోకి వచ్చింది. వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతుల పంట పొలాలు పరిశీలించింది. రైతు పేరు, అధార్ నెంబర్, పొలం సర్వే నెంబర్ , సాగు చేసిన పంట, పంటలో విత్తన రకం ,విస్తీర్ణం తదితర అంశాలను ఈ క్రాప్ పోర్టల్ ద్వారా నమోదు చేశారు. రైతులు తాము పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు, వ్యవసాయ మార్కెట్లకు తీసుకుని వేళితే ముందుగా వ్యవసాయాశాఖ అధికారుల ద్వారా ఈ క్రాప్ ధృవీకరణ పత్రం తీసుకోవాలి.అందులో ఆ రైతు పంట కు సబంధించిన అన్ని వివరాలు పొందు పరిచి ఉంటాయి. ప్రభుత్వం ఖరీఫ్ ధాన్యంలో 91లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసింది. అందులో 50లక్షల టనులు సన్నరకం ధాన్యమే వస్తుందని అంచనా వేసి ఆమేరకు కొనుగోలు ప్రణాళికలను సిద్దం చేసింది. ధాన్యం నుంచి గింజలను తీసి శాంపిల్ కింద బియ్యం గింజలను కొలిచే క్రమంలో ఈ క్రాప్ ధృవీకరణ పత్రం కూడా ప్రామాణికంగా మారనుంది. రైతులు తాము పండించిన ధాన్యం శాంపిళ్ల పరీక్షలో తేడాలు వస్తే ఒకటికి నాలుగు సార్లు ధాన్యం గింజలను పరీక్షకు పెట్టి ఈ క్రాప్ పత్రాన్నికూడా ఆధారంగా చూపాలని అధికారులు సూచిస్తున్నారు.

## దేవి నవరాత్రుల ఉత్సవాలు



**చిట్యాల, అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా నైన్ పాక గ్రామ శ్రీ రామకృష్ణ పరమహంస మందిరంలో దుర్గామాతను దర్శించుకొని 108 నిమ్మకాయల మాల వేసిన ట్రీమ్స్ తిరుపతినైన్ పాక యూత్ ప్రెసిడెంట్ గుండు నగేష్ యూత్ నాయకులు కైరిక రాజు పటేల్ చిన్నల సాయి కృష్ణ మాచర్ల దయ గౌడ్ మారెళ్ళ సమ్మిరెడ్డి గువ్వటి కర్ణజి మురహరీ ప్రవీణ్ ఎస్బిఐ వంశి తోట్ల రాకేష్ కారబు ఆరియన్ తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి.. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే.. కేటీఆర్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చికిత్స పొందుతున్నవారికి తగిన సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్టకరమైన ఘటనలు తెలంగాణలో మరెక్కడ జరగకుండా చూసుకోవాలన్నారు.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట గ్రామంలోని బీసీ కాలనీలో కొద్దిరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. మంచి నీరు రాకపోవడంతో అందుబాటులో ఉన్న నీటినే ఆ కాలనీవాసులు తాగారు. కలుషిత నీరు తాగడం వల్ల ఆ కాలనీలో చాలామంది అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఇద్దరు దుర్మరణం చెందారు. మరో 50 మంది తీవ్ర అస్వస్థతతో చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో వారిలో ఇద్దర్ని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి.. ఒకరిని సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు.

## కర్మకాండ సమయంలో ఉత్సవాల్లో పాల్గొనడం ఏంటి..!

**పరకాల, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రస్తుత సమాజంలో మనకు వినిపించే మాటల్లో ఒకటి. వంశస్తుల్లో ఎవరైనా మరణిస్తే సంవత్సరం వరకు పండగలు చేయకూడదు.ఒక వేళ చేస్తే వారి ఇంటిలో వ్యక్తి గతంగా చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించిన కూడా ఏడాది వరకు ఎటువంటి పూజలు చేయకూడదని ప్రచారం వినబడుతుంది. కొందరైతే కనీసం దీపం కూడా వెలిగించరు. దేవతలందరిని ఒక బట్టలో చుట్టి అటక మీద పెట్టేస్తారు. సంవత్సరీకాలన్నీ అయిపోయిన తర్వాత మరుసటి ఏడాది దేవుళ్ళ చిత్రపటాలను క్రిందకు దింపి శుభ్రం చేసి పూజ చేస్తారు. అంటే వ్యక్తి మరణించిన ఇంట్లో ఏడాది పాటు దీపారాధాన, దైవానికి పూజ, నివేదన ఉండవన్నమాట అనేది నాణానికి ఒకవైపు మాత్రమే, పరకాల పట్టణంలో దసరా ఉత్సవాల్లో భాగంగా బొడ్రాయి సమీపంలో గొర్రె పిల్లను బలి ఇచ్చే నేపథ్యంలో వంశపారపర్యంగా నిర్వహించే క్రమంలో పండుగ లేని వ్యక్తి నిండు చుట్టూ లో ఉండి దైవ కార్యక్ర మాలలో పాల్గొనడం ఏంటి అని ఉత్సవాల నిర్వాహకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాంటి వ్యక్తి దసరా ఉత్సవాల్లో పాల్గొనడం ఏంటని విస్తు పోతున్నారు. ఎవరైనా సాంప్రదాయాన్ని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని పాటిం చాల్సిందేనని, ఇది అందరికీ వర్తిస్తుందని ప్రజలు తమ అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. దసరా ఉత్సవాలను అపవిత్రం చేశార ని పరకాల ప్రజలు అరిష్టంగా భావిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఇంకోసారి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## హరీష్ రావుకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్..



**హైదరాబాద్,అక్టోబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర మంత్రి మంత్రి శ్రీధర్ బాబు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా.. అతనికి ఇటీవల ప్రభుత్వ విప్ పదవి ఇచ్చారు. కాగా దీనిపై హరీష్ స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్పీకర్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.అయితే హరీష్ రావు వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. రాజ్యాంగానికి లోబడే పట్నం మహేందర్‌రెడ్డిని మండలి చీఫ్‌విప్‌గా నియమించాం. ప్రతి దాన్ని హరీశ్ రావుకు రాజకీయం చేయడం అలవాటుగా మారిందని.. వ్యవస్థలను అనవసరంగా రాజకీయాల్లోకి లాగుతున్నారని, హరీష్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి ఎలా చేర్చుకున్నారని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

# యుటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్సిరెడ్డి పోటీ..

**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో యుటిఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తిరిగి పోటీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి తెలియజేశారు నేడు స్థానిక యుటిఎఫ్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలియజేశారు. గత ఐదున్నర సంవత్సరాలుగా ఉపాధ్యాయుల, అధ్యాపకుల, విద్యారంగ సమస్యల కోసమే కాకుండా, ప్రజాసమస్యల మీద కూడా అలుపెరుగని పోరాటం చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి లాంటి వారు చట్టసభల్లో ఉండటం చాలా అవసరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గడిచిన కాలంలో ఎమ్మెల్సీ గా తనకు కేటాయించిన అభివృద్ధి నిధులను పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కేటాయించినట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వాలు ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో నల్గొండ నుండి హైదరాబాదు వరకు పాదయాత్ర నిర్వహించి సమస్యల తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కృషి చేశారన్నారు. 2018 పిఆర్సీ సందర్భంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 30% వేతనాలు పెంపులో నర్సిరెడ్డి కీలక భూమిక వహించారన్నారు. కేజీబీవీలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్ లోని సమస్యల పరిష్కారానికి, అదేవిధంగా ఉపాధ్యాయులకు 9 సంవత్సరాలుగా ప్రమోషన్స్, 6 సంవత్సరాలుగా బదిలీలు లేని సందర్భంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రికి, విద్యాశాఖ అధికారులకు పదే పదే ప్రాతినిధ్యాలు చేయడంతో పాటు, ఎస్సీటీఈ అధికారులతో మాట్లాడి "టెట్" విషయంపై వివరణ ఇప్పించి, ప్రమోషన్లు జరగడంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పాత్ర కీలకమన్నారు. అటువంటి




వ్యక్తిని తిరిగి శాసనమండలికి గెలిపించుకోవడానికి ఉపాధ్యాయులు, అధ్యాపకులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. గత ఐదున్నర సంవత్సరాలుగా విద్యారంగం, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలోనూ, బయట పోరాటాల సందర్భంగా శక్తి మేరకు కృషి చేశానని, భవిష్యత్తులో అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ లో టైం టేబుల్ మార్పు, కేర్ టేకర్ల నియామకం కోసం, కేజీబీవీ సిబ్బంది రెగ్యులరైజేషన్ కొరకు, వారికి కనీస వేతన స్కేల్ కోసం, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ప్రమోషన్ల కొరకు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టుల మంజూరు కొరకు, డీఈవో, డిప్యూటీ ఇ.ఓ, ఎంఈఓ ప్రమోషన్ల కొరకు, మిగిలిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులైజేషన్ కొరకు కృషి చేస్తానని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాస్కుల శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్, తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ కుమార్ లోడి ,ప్రిన్సిపల్ అసోసియేషన్ నాయకులు ఆసనాల శ్రీనివాస్, టి ఎస్ ఎం ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండయ్య, మహేష్ ,కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరర్ సీనియర్ నాయకులు మధుకర్ రావు ,తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు విజయ్ మోహన్, హరగోపాల్ యాదవ్, పాతూరి రాజిరెడ్డి, రవీందర్ ,వేముల రవీందర్ పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సంజీవయ్య ,రేమిడి మల్లారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఎస్ సదానంద్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తూర్పాని సీతారాం తదితరులు తమ మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. ఇంకా ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, కే రంజిత్ కుమార్, మల్లారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు సిహెచ్ రవీందర్ రాజు,పెండెం రాజు,తాటకాయల కుమార్, సుజన్ ప్రసాదరావు, మురళీకృష్ణ చంద్రశేఖర రావు, వాసుదేవ రెడ్డి, తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు, మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ , సిహెచ్ లింగారావు, తిరునహరి శ్రీనివాస్, జి విజయ్, గుండు కరుణాకర్ మెరుగు ప్రసన్న, కే సదానందం నారా శ్రీనివాస్, రమేష్, కుమారస్వామి జిల్లా మాజీ అధ్యక్షులు ఎం సదాశివరెడ్డి, ఉమ్మడి జిల్లాల మండల బాధ్యులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'పూలే'' విగ్రహాన్ని కూల్చిన దుండగలను వెంటనే శిక్షించాలి

**● బహుజన నాయకుల విగ్రహాలపై జరుగుతున్న దాడుల గూర్చి ప్రభుత్వం వెంటనే స్పందించాలి ● బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**





**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ లోని దేశాయపేట సెంటర్ నందు గల మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశాయిపేట్ సికెఎం కాలేజ్ గ్రంథాలయం ముందు గల మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని రాత్రి కొంతమంది గుర్తు తెలయని దుండగలు ధ్వంసం చేయాగ కూల్చిన విగ్రహాన్ని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ సందర్శించి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు ఈ దుండగలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటీవల కాలంలో దేశ వ్యాప్తంగా మహనీయులు, బహుజన నాయకుల విగ్రహాల పైన వరుసగా దాడులు జరుగుతున్నవి అని, దీని పైన ప్రభుత్వం స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కురిమిళ్ల శ్రీనివాస్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సాంబరాజు, విక్రమ్, కొడారి అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మడికొండ రంగలీల మైదానం నందు దసరా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ రావణాసుర వధ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి మరియు చైర్మన్ కి శాలువా కప్పి షీల్డ్ ప్రధానం చేయడం జరిగింది. రావణవధ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఉత్సవ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే గారు చైర్మన్ శాల్వాలతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ దసరా మీ జీవితంలో పూర్తి ఆనందాన్ని, విజయాన్ని అందించాలని అలాగే పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం. అందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని మన ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ పేద ప్రజల సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ , గోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతార్క దేవాలయంలో జరుగుతున్న దేవి నవరాత్రుల ఉత్సవాలు

**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాజీపేట లో కొలువుదీరి ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆదివారం దేవాలయానికి ప్రముఖ రాజకీయవేత్త మాజీ ఎంపీ బసవరాజ్ సారయ్య దేవాలయానికి విచ్చేశారు వీరిని దేవాలయం మర్యాద లతో ఆహ్వానించి అనంతరం దేవాలయ అర్చకులు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం దేవాలయంలో నిర్వహిస్తున్నటువంటి దేవి నవరాత్రి మండపం వద్ద పూజలు నిర్వహించుకుని స్వామివారి మరియు అమ్మవారి అనుగ్రహాన్ని పాత్రలయ్యారు ఈ పూజల్లో ప్రముఖ అటవీ శాఖ ఉన్నత అధికారి తదితరులు పాల్గొన్నారు. ఈరోజు అమ్మ వారిని మహాదుర్గ వలె అలంకరించడం జరిగింది అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు లక్ష్మీ శీనన్న బైరగోని విజయ కోటి ఉమారాణి సాయి కుమారి దత్త సాయిరాం పాక పవన్ కుమార్ సాత్విక్ దేవాలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఆదివారం రాత్రి 10 గంటలకు కాలా రాత్రి సమయంలో చండీ హవనాన్ని నిర్వహించడం జరుగుతుందని, అనంతరం కూష్మాండ పూజ కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## ప్రభుత్వ గురువుల పిల్లలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివించాలి: కొండా సురేఖ

**● మంత్రి వాక్యాలని స్వాగతిస్తున్నాం, విజయ్ కుమార్ నారమళ్ళ గురుదక్షిణ అధ్యక్షుడు..**



**కరీంనగర్, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ గురువుల, ఉద్యోగుల పిల్లలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదవడాన్ని మంత్రి కొండా సురేఖ అభ్యంతరం వ్యక్తం చేశారు, ప్రభుత్వ గురువులను ఉద్దేశించి, మీరు చెప్పే చదువు పైన మీకు నమ్మకం లేదా అన్నారు? ప్రైవేట్ బడలపైనే మీకు ఎక్కువ విశ్వాసం ఉన్నట్టు ఉంది , ప్రభుత్వ ఇచ్చే వేతనాలు తీసుకుంటూ మీ పిల్లలని ప్రైవేట్ బడులలో ఎందుకు చదివిస్తున్నారని ఒక ప్రకటనలో అన్నారు, ఇకనుండి అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదవాలన్నారు, ఇట్టి విషయాన్ని గురుదక్షిణ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ నారమళ్ళ స్వాగతిస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలలో, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల, గురువుల పిల్లలు చదివేలా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు, వారి పిల్లలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివితే ప్రజలకి నమ్మకం కలుగుతుందని విజయ్ అన్నారు, ప్రజలు కట్టే పన్ను ద్వారా వేతనాలు తీసుకుంటున్నటువంటి ఈ ప్రభుత్వ ఉద్యోగులు, వారి పిల్లల్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షలు చెల్లించి చదివిస్తుంటే, సాధారణ ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిస్తున్నారన్నారు, ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ విద్యాసంస్థల పైన నమ్మకం లేకనే వారు తమ పిల్లల్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నారని విజయ్ అన్నారు, అందరూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదవాలని, ఒక మంచి నిర్ణయం తీసుకున్న కొండా సురేఖకి కృతజ్ఞతలు తెలియజేస్తూనే, ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒక చట్టం తీసుకురావాలని, ప్రజా నాయకులు, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు తప్పకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివేలా అందరితో ఒక డిక్లరేషన్ చేపించాలని విజయ్ కుమార్ నారమళ్ళ కోరారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మట్ట రాజయ్యకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా.., హనుమకొండ లోని గణేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ఆసుపత్రికి చేరుకుని మట్ట రాజయ్యను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నేతలు, నాయకులు ఉన్నారు.

## 10, 31వ డివిజన్‌లో రజక విద్యాభవన్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 13 (పిసి డబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 10, 31 వ డివిజన్ లో వీరనారి చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద రూ. కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేస్తున్న రజక విద్యాభవన్ కు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఏం. ఎల్.సి. శ్రీ బసవరాజ్ సారయ్య శంకుస్థాపన చేసారు.డివిజన్ అధ్యక్షులు ఎస్. కుమార్ యాదవ్, అన్నేశ్వరపు సురేందర్, తెలంగాణా హై కోర్ట్ జడ్జ్ , కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చీకటి ఆనంద్ సత్తు రమేష్, ఎల్లయ్య.చీకటి వీరస్వామి, మిర్జా అజీజుల్లా బేగ్, కే. కృష్ణ, మంద రాకేశ్, ఏ.ఈ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**ఆత్మకూరు, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండలం పెద్దాపూర్,పెంచికాలపేట,హౌజ్ బుజుర్గ్,తిరుమలగిరి గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.**మృతుల వివరాలు:** పెద్దాపూర్ గ్రామంలో.. లకిడే రాజమల్లాజి,జిల్లపెల్లి సాయమ్మ,పెంచికలపేటలో గ్రామంలో... మందపెల్లి చిరంజీవి,హౌజ్ బుజర్గ్ గ్రామంలో..నీలం స్రవంతి,తిరుమలగిరి గ్రామంలో... కాట్రేవుల సాంబమూర్తి.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఐసిఐ కరీంనగర్ ప్రేరణ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని రెవెన్యూ గార్డెన్ లో ఐసిఐ కరీంనగర్ ప్రేరణ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో వివిధ స్కూల్స్ లలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినీ, విద్యాలకు మరియు ఐసిఐ నేషనల్ లీడర్స్, రీజియన్ లీడర్స్‌కు సన్మానమును నిర్వహించారు, విద్యార్థులకు, ఐసిఐ నేషనల్ లీడర్స్, రీజియన్ లీడర్స్ కు శాలువాలతో, ప్రశంస పత్రంతో సత్కరించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

## మెహర్ నగర్లోలో షమీ పూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి...



**కరీంనగర్, అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని బ్యాంక్ కాలనీ డిమార్ట్ మెహర్ నగర్ లో విజయదశమి దసరాను పురస్కరించుకొని, శ్రీదుర్గా సేవా సమితి షమీ పూజా కార్యక్రమంలో భాగంగా ఆయుధ పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మెహర్ నగర్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన షమీ పూజలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖశాంతులతో విలసిల్లాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలతో చల్లగా జీవించాలని, అమ్మవారిని కోరుకున్నట్లు కోమటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహర్ నగర్ వాసులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ జువెల్లర్స్‌ని ప్రారంభించిన కమర్తపు మురళి దంపతులు



**ఖమ్మం,అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** స్థానిక ఖమ్మం నగరంలో రోటరీ నగర్ పెరుమాళ్ళ పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జువెల్లర్స్ వెండి,బంగారు మరియు డైమండ్స్ ఆభరణముల షోరూం ని తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం 16వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు మరియు 12వ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ ఈశ్వర్ జువెల్లర్స్ నందు వెండి బంగారు డైమండ్స్ అభరణములు మంచి నాణ్యత కలిగి క్రొత్త కొత్త మోడల్స్ ఉన్నాయి అంతేకాక వీరు మంచి మంచి స్కీమ్స్ పెట్టారు ఈ సదవకాశాన్ని ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. షోరూం ప్రొప్రైటర్ తురికేపల్లి సుజాత ,తురికేపల్లి లత శరబలింగం గుండారపు రమ్య గూడూ రు వరుణ్ మహేష్ మరియు బందు మిత్రులు పాల్గొన్నారు.

## చిట్యాల మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్ర

**చిట్యాల, అక్టోబరు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని చింతలపల్లి లో హనుమాన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలోని హనుమాన్ టెంపుల్ లో ఏర్పాటుచేసిన అమ్మవారిని వాడ వాడల ఊరేగింపుగా తీసుకెళ్లారు దేవి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా దుర్గ మాత శోభయాత్ర డప్పు చప్పులతో . మేల.తాళాలతో. మహిళలు కోలాట.చప్పులతో అమ్మవారి ఊరేగింపులు అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం దుర్గ మాత అమ్మవారిని నిమజ్జనం చేశారు ఈకార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పిట్టల నాగరాజు. మాదాస్ దేవేందర్. పిట్టల అనిల్. పిట్టల సతీష్. సూత్రపు అల్లం ప్రణయ్. ఉప్పుల శశి. రాకం శ్రావణ్. రాజేందర్. శ్రీపతి రంజిత్. శేరి వంశీ. తదితరులు పాల్గొన్నారు.



### అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనం (ముషాయిరా)కు

## హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి...

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఆమేర్ అలీ ఖాన్‌కు కోమటిరెడ్డి ఆత్మీయ సన్మానం...




**కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ఎస్ ఎఫ్ ఎస్ గార్డెన్ లో శనివారం రాత్రి నిర్వహించిన అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనం ముషాయిరా కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ముషాయరాలు సమాజానికి మేలుకొలుపుగా దోహదపడతాయన్నారు. సమాజంలో జరుగుతున్న సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ప్రజలను తట్టి లేపేందుకు సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఉర్దూ కవి సమ్మేళనాలు నిర్వహణ అత్యంత ఆవశ్యకమన్నారు కోమటిరెడ్డి. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి విచ్చేసిన సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఆమెర్ అలీఖాన్ ని శాలువా కప్పి నరేందర్ రెడ్డి ఆత్మీయంగా సన్మానించారు. ముషాయిరాకు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి కి నిర్వాహకులు ఆత్మీయంగా సన్మానించారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు...

- నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గురుకుల పూర్వ విద్యార్థి
- వినయ్‌ని అభినందించిన ఇన్స్పెక్టర్ రవి..



**జమ్మికుంట,అక్టోబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని (29వ వార్డు కు చెందిన ఆకునూరు స్వరూప రాజుల మొదటి కుమారుడు ఆకునూరు వినయ్ ఒకటి కాదు రెండు కాదు, ఒక సంవత్సర కాలంలోనే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వంగా పిలిచి శాలువతో సత్కరించి పూల బొకేతో ఇన్స్పెక్టర్ రవి ఘనంగా అభినందించారు.(2023) సం. లో కేంద్రీయ విద్యాలయంలో టిజిటి (పి, హెచ్. ఈ)(2024) ఫిబ్రవరి లో గురుకులం స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ( పి. డి)ఇటీవల వెలువడిన డి ఎస్సి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టి ) కరీంనగర్ జిల్లా మొదటి విజేత, డి.ఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) సాధించడం గర్వ కారణమని తెలిపారు.సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని నిరూపించిన వినయ్ యువతకు ఆదర్శమని అన్నారు. వినయ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా కావాలని కోరారు. యువత దేశానికి వెన్నుముక లాంటిదని యువతీ యువకులందరూ ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసే విధంగా సన్మార్గంలో నడవాలని కోరారు.ొందరు యువతీ యువకులు వ్యసనాలకు , కోరికలకు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు తమ ఎమోషన్స్ ను కంట్రోల్ చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు.వినయ్ చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో యూనివర్సిటీలలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవడం గర్వకారణమని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పూర్వ విద్యార్థులు అంబాల ప్రభాకర్ ప్రభు దొడ్డ కుమారస్వామి శనిగరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ నడవకుండా అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి..

- 800 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సహకారం అందించండి
- ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆధ్వర్యంలో డీజీపీనీ కలిసిన గులాం అహ్మద్.. స్కూల్ ప్రతినిధులు



**కరీంనగర్, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని నడిబొడ్డున కే.కే హాస్పిటల్ ఎదురుగా ఉన్న వీధిలో హుదా హై స్కూల్ ను నడవకుండా అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తోపాటు స్కూల్ ప్రతినిధులు, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జితేందర్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. గత (22) సంవత్సరాల నుండి నగరంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్కూల్ ను నడుపుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు బాసటగా నిలుస్తూ, ఫీజులో ఎక్కువ శాతం వెసులుబాటు కల్పిస్తూ సేవే పరమావధిగా నడిపిస్తున్న హుదా హై స్కూల్ నడవకుండా మిన్హాజోద్దీన్, రజియుల్లా ఖురేషి, ఆలీముల్లా ఖురేషి తో పాటు మరికొందరు కలిసి అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని (800) మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారే ప్రమాదం ఉందని, కుట్రలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ఆగం కానివ్వమని, (800)మంది విద్యార్థుల చదువును నిరాటంకంగా కొనసాగించేందుకు ఎంఐఎం పార్టీ మద్దతు హుదా హైస్కూల్ కు ఉంటుందని అసదుద్దీన్ ఓవైసీ అభయమిచ్చారు. స్కూల్ యాజమాన్యం అగ్రిమెంట్ చేసుకున్న బిల్డింగ్ యజమాని అకస్మాత్తుగా మరణించడంతో కొందరు తాము వారసులమని బుకాయిస్తూ అట్టి బిల్డింగును ఖాళీ చేయాలని ఇందులో స్కూల్ ను నడవనివ్వమంటూ దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంలో వారసులు గా చలామణి అవుతున్న వారు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు అంధకారం కావద్దని ఎంఐఎం పార్టీ హుదా హైస్కూల్ కు అండగా ఉంటుందని, స్కూలుకు మద్దతుగా నిలవాలని తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ తెలిపారు. హుదా హైస్కూల్ ప్రెసిడెంట్ అహ్మద్ అబ్దుల్ అజీమ్, స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతిఫీ, ఖాలీద్ లతిఫీ తదితరులు డిజిపిని కలిసిన వారిలో ఉన్నారు.

## చిలుక్కోయలపాడులో ఘనంగా దసరా సంబరాలు

- విజయదశమికి పాలపిట్టకు ఉన్న ప్రత్యేకత ఏమిటీ



**మహబూబాబాద్/సీరోల్, అక్టోబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం గ్రామ ముదిరాజ్ కులస్తులు అంగరంగ వైభవంగా దసరా సంబరాలను జరిపారు. వారి కుల దైవమైన పెద్దమ్మ తల్లిని ఒకచోట నిలుపుకొని ఆయుధ పూజా కార్యక్రమం అనంతరం జంతుబలి కార్యక్రమాన్ని తదనంతరం జమ్మి పూజ నిర్వహిస్తారు, వారు డప్పు వాయిద్యాలతో, నృత్యాలతో పాలపిట్టను దర్శనం చేసుకుంటారు. అసలు దసరాకు పాలపిట్టకు సంబంధం ఏమిటి అనగాదసరా పండుగ అంటే తెలంగాణలో పెద్ద పండుగ దసరా రోజు తెలంగాణ ప్రజలు తప్పకుండా పాలపిట్టను దర్శనం చేసుకుంటారు. గ్రామాల్లో అయితే.. పొలాల్లో, చెరువు గట్టుల్లో ప్రత్యేకంగా పాల పిట్ట దర్శనం చేసుకుంటుంటారు.దసరా పండుగకు పాలపిట్టకు మధ్య సంబంధం ఏంటిదసరా రోజు పాలపిట్టను చూస్తే.. ఎంతో అదృష్టంగా భావిస్తుంటారు కూడా. ప్రజల సెంటిమెంట్‌ను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం పాలపిట్టను రాష్ట్ర పక్షిగా ప్రకటించింది, కూడా.మరి ఇంత ప్రాధాన్యమిస్తోన్న పాలపిట్టకు దసరా పండుగ సంబందమేంటీ అన్నది.. ప్రస్తుతమున్న యువతకు చాలా మందికి తెలియదు.మరి తెలుసుకుందామా?పూర్వం పాండవులు జూదం ఆడి.. రాజ్యాన్ని కోల్పోయాక కౌరవులు, పాండవుల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం అరణ్య వాసం, అజ్ఞాతవాసం చేసిన విషయం తెలిసిందే. అయితే.. ఈ రెండూ ముగించుకుని రాజ్యానికి తిరిగి వస్తుండగా.. పాండ వులకు దారిలో పాలపిట్ట కనిపించిందని చెప్తుంటారు. అలా.. పాండవులు అరణ్య వాసం, అజ్ఞాతవాసం ముగించుకుని తిరిగి వచ్చిన రోజునే విజయ దశమి పండుగగా జరుపుకుంటారని, పురాణాలు చెప్తుంటాయి. అయితే.. ఆ రోజు వాళ్లు తిరిగి వచ్చేటప్పుడు పాలపిట్ట కనిపించటం మూలానే.. అనంతరం జరిగిన కురుక్షేత్రం యుద్ధంలో విజయం సాధించినట్టు పాలపిట్టను చూసినందుకే పాండవులకు విజయం సిద్ధించిందని నమ్ముతుంటారు. అలా దసరా రోజున ప్రత్యేకంగా పాలపిట్టను చూస్తే.. జీవితంలో తల పెట్టిన పనుల్లో విజయం సిద్ధిస్తుందని నమ్మకం. దీంతో.. తెలంగాణలో%ఎ% ఇదో ఆచారంగా మారిపోయింది. జమ్మి పూజ చేయడానికి గల కారణంపాండవులు అరణ్యవాసం సమయంలో జమ్మిచెట్టుపై ఆయుధాలు పెట్టారని పురాణాలు చెబుతుంటాయి. ఆ చెట్టు నుంచి ఆయుధాలు తీసి యుద్ధానికి వెళ్తే విజయం కలిగిందని ప్రతీతి. మనం జమ్మి చెట్టు అని పిలిచే శమీవృక్షం ప్రస్థావన రామాయణ, మహాభారతాల్లో మనకు కనిపిస్తుంది. రావణుని సంహరించే ముందు శ్రీరామచంద్రుడు, కౌరవులపై విజయాన్నిసాధిం చేముందు పాండవులు శమీ వృక్షానికి పూజలు చేశారు. వారికి విజయాలను అందించిన శమీవృక్షాన్ని పూజిస్తే మనకు కూడా భవిష్యత్తులో విజయాలు లభిస్తామన్ననమ్మకంతో విజయ దశమి నాడు జమ్మి చెట్టుకు పూజలు చేస్తారుశ్రీరాముడుఆకులతోత్రేతాయుగంలో ఆదిపరాశక్తిని జమ్మితోపూజించిన తర్వాత రావణుడితో తొమ్మిదిరోజులు యుద్ధం చేసి దశమినాడువిజయం సాధించాడని దేవీ భాగవతంచెబుతుంది. ద్వాపరయుగంలోపాండవులు పన్నెండేళ్ల అరణ్యవాసం ముగించుకుని అజ్ఞాతవాసానికి వెళ్లే ముందు తమ ఆయుధాలను జమ్మిచెట్టు మీద దాచి పెట్టి విరాటరాజు వద్ద కొలువుకు వెళ్లారు. అజ్ఞాతవాసం ముగిసాక సంవత్సరం తర్వాత తిరిగి వచ్చి శమీ వృక్షానికి సమస్కరించుకుని, ఆ ఆయుధాలు ధరించి అర్జుణుడు గోగ్రహణంలో కౌరవులపై విజయం సాధించ దంతో జమ్మీ చెట్టుకు పూజ చేస్తారు. దీని ఆధారంగానే గ్రామంలో ప్రతి సంవత్సరం ముదిరాజ్ కులస్తులు దసరా పండుగ జరుపుకోవడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో ముదిరాజుల సంఘం కుల బాంధవులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదను గోపాలరావుపేట మార్కెట్ కమిటీ పాలకవర్గం ఘన సన్మానం



**రామడుగు, అక్టోబర్13(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ పాలకవర్గం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో. గోపాలరావుపేట్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్. వైస్ ఛైర్మెన్ పిండి సత్యంరెడ్డి డైరెక్టర్లు మేకల కుమారస్వామి, తొర్రికొండ నారాయణ,జక్కులబాబు,పొన్నంకానుకయ్య,బడుగుఎల్లయ్య,పోడేటి శెంకరయ్య,కంది వేణుగోపాలరెడ్డి,మోలుగురి రాజశేఖర్,పురంశెట్టి లక్ష్మణ్,,కుంబాల రాజేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి, మాజీ ఎంపీపీ జావ్వాజి హరీష్ మాజీ సర్పంచ్ కొలరమేష్ మాజీ ఎంపిటిసి రత్నాకర్, శనిగరపు స్వామి, నేరెళ్ల మారుతి,సంతోష్ రెడ్డి, మీసాల శంకరయ్య. కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు..

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్



**చిట్యాల, అక్టోబర్13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రజల క్షేమం కోసం పాటుపడే మధుసూద నాచారి శత సంవత్సరాలు ఆయురారోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మండలంలోని అన్ని గ్రామాలలో సిరికొండ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి ఎవరు చేయలేదన్నారు పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మధుసూదనాచారి బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేతగా ఎన్నిక కావడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు.. మధుసూదనాచారిఎలాంటి పరిస్థితిలో ఉన్నా నియోజకవర్గం అభివృద్ధి కోసమే ఆయన తాపత్రయపడతారు అన్నారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు మధుసూదనాచారి వెంటే ఉన్నారని రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు జెన్నెయుగందర్ పువ్వాటి హరికృష్ణ కోడెల రాజమల్లు గురుకుంట్ల కిరణ్ ఉప్పల కిరణ్ రాయిని శ్రీకాంత్ పిట్టల రాజమౌళి వేణు వంక శ్రీదేవి చేదిరాల సరోజన మూసాపురి రవి కనకం తిరుపతి కోడెల నంది తాటిపెల్లి శ్రీనివాస్ బోల్ల చందు మైదం కరుణ సంగ రాజేందర్ భయగాని గణపతి బొట్ల రవి ఇజ్జిగిరి ఆనందం గొల్లపల్లి రాజు చంద్రమౌళి బొమ్మ శరత్ వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర...

**● శరభ...శరభ... అశ్శరభ శరభ నినాదాలతో కంపించిన బయ్యారం**



**బయ్యారం, అక్టోబర్ 13 (పిసీడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల వ్యాప్తంగా దుర్గా దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించుకున్న భక్తులు రోజు కో అవతారంలో దర్శనమిస్తూ భక్తుల కోరికలను నెరవేర్చుకుంటూ నేనున్నాను అంటూ అభయమిస్తూ మరోపక్క తెలంగాణ సంస్కృతిని ఇనుమడింప జేసేలా బతుకమ్మ ఉత్సవాలు తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించుకున్నారు. నవరాత్రుల మొదటి రోజు న బాలా త్రిపుర సుందరి రూపంతో ప్రారంభమైన నవరాత్రులు మహిషాసుర మరదని అవతారంతో చాలించి సర్వ దేవత మయిగా రాజరాజేశ్వరి, లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో భక్త జనులను పాలిస్తూ నేడు అమ్మవారు గ్రామ పురవీధుల గుండా తన శోభాయాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. బయ్యారం మండల కేంద్రంలోని కోదండ రామచంద్రస్వామి దేవస్థానం మరియు మల్లికార్జున నగర్, గాంధీనగర్, వెంకట్రాంపురం, కొత్తపేట, గంధంపల్లి, సత్యనారాయణపురం, కొత్తగూడెం తో పాటు వివిధ గ్రామాలలో అమ్మవారి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు.

# జమాతే ఉలేమ డిస్ట్రిబ్యూషన్ ప్రైసెస్ జల్సా సీరతున్నబి జమ్మికుంట...





**హుజూరాబాద్, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యు న్యూస్):** ఆదివారం రోజు జమ్మికుంట పట్టణంలోగల సువర్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన హుజూరాబాద్ జమ్మికుంట జమాతే ఉలేమ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా హుజరాబాద్ జమ్మికుంట జమాతే ఉలేమా సంఘ అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బేగ్ జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనాబ్ మహమ్మద్ యూనుస్ జనాబ్ గయాసముసుద్దీన్ జనాబ్ మొహమ్మద్ సిద్ధిక్ హుసేని హుజురాబాద్ జామే మజీద్ ఈద్గా కబ్రుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఖురేషి మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ జాకీర్ మహమ్మద్ ఫసి మొహమ్మద్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జనాబ్ మహమ్మద్ సల్లల్లాహు సల్లం నదికి సంబంధించిన పరీక్షలలో (300) మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పరీక్షలలో మంచిగా రాసి సమాధానాలు ఇచ్చిన వారికి ఈరోజు బహుమతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ముస్లిం మహిళలు దాదాపు (300) మంది ఈ యొక్క జల్సా కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న అందరికీ భోజనముతో పాటు గెలిచిన విద్యార్థి విద్యార్థినీలకు బహుమతులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఈ యొక్క జల్సా కార్యక్రమంలో జనాబ్ సల్లల్లాహు అలై సల్లం అయినా పుట్టినప్పటి నుండి మరణించే వరకు ఎలాంటి మంచి కార్యక్రమంలో ఈ సమాజంలో ప్రజల కొరకు చేశారు ఆ యొక్క మంచి కార్యక్రమంల%శ్రీ% గురించి మరియు ప్రతి ముస్లిం సోదరుడు ఐదు పూటల నమాజు తప్పకుండా చదవాలి ప్రతి ముస్లిం సోదరుడు ప్రతి ఒక్కరు ఖురాన్ షరీఫ్ ను తప్పకుండా రోజువారి చదవాలి ఇతర వ్యక్తులతో ఎంత మంచిగా కలిసి మెలిసి అన్న తమ్ముల్లాగా ఉండాలి ప్రతి ఒక్కరు అందరము కలిసిమెలిసి ఉంటూ ఒకరి ఆపదలో ఇంకొకరు సహాయం చేయాలి అలా కలిసి ఉంటే అల్లా తాళ కూడా సంతోషపడతాడు ఎవరైనా పేదరికంతో తినడానికి తిండి లేక కట్టుకోవడానికి బట్టలేక అలా జీవిస్తున్న వారికి మనము కూడా తోటి సహాయం చేసి అలాంటి వ్యక్తులను ఆదుకున్నప్పుడే అల్లా తల సంతోష పడతాడు ప్రపంచంలో అందరమూ అన్ని కులాలు మతాలు అందరూ ఒకరే కనుక ఎవరిని బాధ పెట్టకూడదు ఎవరైనా ఇబ్బందిలో ఉన్నట్టయితే అతనికి మనము తగిన సహాయం చేసి అలాంటి వ్యక్తిని ఆదుకున్నప్పుడే భగవంతుడు కూడా సంతోషపడతాడు పతి ముస్లిం సోదరుడు రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండాలి ప్రతిరోజు ఐదు పూటలా నమాజు చదవాలి ఎల్లప్పుడు అల్లాను ప్రార్థన చేయాలి ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ మజీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచంలో మనమందరం కలిసి మెలిసి ఉండాలి ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలి ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఏర్పడినట్టైతే అలాంటి వ్యక్తిని మనం ఆదుకున్నప్పుడు భగవంతుడు కూడా సంతోషపడతాడు మనకు ఏదైనా ఇబ్బంది ఏర్పడినప్పుడు వేరే వ్యక్తి ద్వారా మనకు భగవంతుడు సహాయం చేయిస్తాడు కనుక మనమందరం ప్రపంచంలో కలిసి మెలిసి ఉండాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అందరికీ పిలుపు ఇచ్చారు బహుమతులు గెల్చుకున్న విద్యార్థి విద్యార్థినులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ జాకీర్ మాట్లాడుతూ జమ్మికుంటలో జమాతే ఉలేమా కార్యక్రమం పెట్టటం ఇంత మంచి భారీ ఎత్తున ప్రజలు రావడం చాలా సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని జమాతే ఉలేమా సంఘం నాయకులకు అయిన విజ్ఞప్తి చేశారు.

# సిరికొండను కలిసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు



**చిట్యాల, అక్టోబరు 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తొలి శాసనసభ ప్రతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి పుట్టినరోజు సందర్భంగా ప్రతిపక్ష నేతగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హైదరాబాదులో గల వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రతిపక్ష నేత పదవి మూలంగా తనపై మరింత బాధ్యత పెరిగిందని ఇక నుండి భూపాలపల్లి నియోజకవర్గంలో ని ప్రజలకు అందుబాటులో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని కార్యకర్తలు నాయకులు కంటికి రెప్పల కాపాడుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ మండల నాయకులు .పువ్వాటి హరికృష్ణ. కోడెల రాజమల్లు .గురుకుంట్ల కిరణ్ .ఉప్పుల కిరణ్ రాయిని శ్రీకాంత్ .వేణు వంక శ్రీదేవి. మోత్కూరి సంతోష్ .బొట్ల రవి బోనగిరి గోవర్ధ.న్ ఇజిగిరి ఆనందం .ఎండి శంషోద్దీన్ కంచర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాంలీలా దసరా ఉత్సవ వేడుకలు...





**మానకొండూర్, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని రాంలీలా మైదానంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాంలీలా దసరా ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రాంలీలా వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రతి ఏటా దసరా పండుగ రోజున నిర్వహించే రావణ వధ కార్యక్రమం రాంలీలా ఘనంగా నిర్వహించారు చిన్నారుల నాట్యాలు సాంస్కృతిక కళాకారుల ఆటాపాటలు అలరించాయి భారీ క్రాకర్ షో ప్రజలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు ఎంఎల్సి అభ్యర్థి గవ్వల లక్ష్మి-శ్రీకాంత్



**మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ నివాసి, అనారోగ్యంతో మృతి చెందిన నవ యువకుడు యూత్ లీడర్ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అర్ధ రాత్రి పోన్ చేసిన నేనున్నానంటూ వచ్చి ఆపదలో అప్తబందువుగా ఉండి కలుపుగోలుగా ఉండే రౌతు శ్రీకాంత్ అనారోగ్యంతో హాస్పిటల్ లో మృతి చెందిన యువకుని శవ యాత్రలో పాల్గొని తరువాత వారి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ బి అర్ అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ పార్టీ వంచిత్ బహుజన్ అఘాడి (విబిఏ) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ విద్యార్థి యువజన సంఘం (టివి వైఎస్) రాష్ట్ర అధ్యక్షులు మరియు ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల (ఎంఎల్ సి) అభ్యర్థి గవ్వల లక్ష్మి-శ్రీకాంత్ ఓదార్చి కుటుంబ సభ్యులందరికి ప్రగాఢ సానుభూతి తెలిపారు గవ్వల శ్రీకాంత్ వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాంబారి ప్రశాంత్ కుమార్, తీగల శేఖర్, సూర్య వంశీ విద్యాసాగర్ బిసి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కాముని గంగాధర్ నెతకాని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి ప్రేమ్ సాగర్ బిఎస్పీ చెన్నూర్ ఇంఛార్జి ముల్కల రాజేంద్రప్రసాద్ స్థానిక యువకులు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడుని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ని గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడిని కలిసి శాలువాతో సత్కరించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేయడమైనది ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు మండల జిల్లా రాష్ట్ర ప్రజలందరికీ కూడా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో ఈ విజయదశమి నుండి వారికి విజయాలు చేకూరాలని అలాగే పాడిపంట సిరి సంపదలు అష్టైశ్వర్యాలు చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తాను అని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ హాజరు కావడం జరిగింది మరియు మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ మాజీ ఎంపీటీసీ బోనగాని సారయ్య మరియు మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్ మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పడిదల సాంబయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కుల వెంకటేష్ మరియు గోసంగి సంఘం అధ్యక్షులు జన్నారపు సాంబయ్య రొద్ద మొగిలి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ తోకల అనిల్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శాసాహాబ్ స్ట్రీట్‌లో మహేఫిల్ హుజూర్ గౌసేపాక్ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం చేయాలి



**కరీంనగర్, అక్టోబర్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్యార్వీ షరీఫ్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి నగరంలోని 47వ డివిజన్ పరిధిలో షాసాహేబ్ స్ట్రీట్ లో నిర్వహించనున్న మహేఫిల్ గౌసే పాక్ ఆధ్యాత్మిక సదస్సు (జల్సాను) విజయవంతం చేయాలని సయ్యద్ షా హాశీరోద్దీన్ ఖాద్రి కోరారు, ఈ ఆధ్యాత్మిక సదస్సును గత 9సంవత్సరాలుగా నిర్వాహకులు ఖాద్రి వంశానికి చెందిన సయ్యద్ షా మొహియుద్దీన్ ఖాద్రి కమాల్ భాయి, సయ్యద్ షా హాశీరోద్దీన్ ఖాద్రిలు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ముఖ్య సమన్వయ కర్త, సభాధ్యక్షతగా సయ్యద్ హమ్మాదుల్ హసన్ ఖాద్రి చిస్తీ గద్దీ నషీన్ అజ్మీర్ దర్గాహ్ నుండి ముఖ్య ప్రసంగకర్తగా నబీరాయే మజరే ఆల హజ్రత్ అల్లమా ముఫ్తి అల్తాజ్ షాయాన్ రజా ఖాద్రి, చిస్తీ హష్మతి డొకమ్ షరీఫ్ ఉత్తరప్రదేశ్ నుండి, ముఖ్యఅతిథిగా హజ్రత్ సయ్యద్ షా ఖాజా మోహియుద్దీన్ ఖాద్రి, కమాల్ పాషాలు హాజరవుతున్నారని చెప్పారు, జికర్ ఫాతెహా ఖానీ ప్రార్థనల అనంతరం గౌసేపాక్ జెండాను ఆవిష్కరిస్తారు, జల్సా అనంతరం లంగరే గౌసేపాక్ పెద్ద ఎత్తున వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలానా ఖాజా అలీముద్దీన్ నిజామీ బియబాని, డాక్టర్ సయ్యద్ ఖమరుద్దీన్ ఖాద్రి, సయ్యద్ షా మోహియుద్దీన్ ఖాద్రి, సయ్యద్ తల్లత్ ఖాద్రి, ముఫ్తి సయ్యద్ ఖాజా బాబా ఖాద్రి, సయ్యద్ రహీముద్దీన్ ఖాద్రి, సయ్యద్ బిలాల్ ఖాద్రి, సైఫ్ ఖాద్రి, జామా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షా యూసుఫ్ ఉద్దీన్ ఖాద్రి రియజ్, అబ్దుల్ కరీం జాహిద్, ఉమర్ ఖాద్రి, ఖాజా రబీయుద్దీన్ తదితరులు పాల్గొంటారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**చిట్యాల, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం అందుకుతండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో శాసనమండలి -ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను గ్రామ, మండల పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంగ రాజేందర్, భూక్యా రాజు, అజ్మీర కళ్యాణ్ సింగ్,దాసరి తిరుపతి,అజ్మీర రాజు, పుల్లల వెంకన్న, మహేందర్, రాజేష్, సుమన్, గ్రామ, మండల పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ



**రామడుగు, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర వెంకటేశ్వర స్వామి ఆల యంలో దుర్గామాతనిమజ్జనంసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా దుర్గ మాత నిమజ్జనంలో భాగంగా రామడుగు గ్రామానికి చెందిన తోట కవిత కృష్ణ మహిళలకు 50 చీరలు పంపిణీ చేశారు. ఈ నిమజ్జనం శోభయాత్ర మధ్య ఉపయోగించుగా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం విశేషం.

## కుర్తాలు పంపిణీ చేసిన మాజీ వార్డ్ మెంబర్

**రామడుగు, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో దుర్గామాత ఉత్సవ కార్యక్రమం సందర్భంగా 11 స్టార్ యూత్ కు మాజీ వార్డ్ మెంబర్ మొహమ్మద్ మోయిస్ కుర్తా లు పంపిణీ చేశారు. యూత్ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్కీడ్రా విజేతకు మారుతి ఆల్టో కారు అందజేత



**కరీంనగర్, అక్టోబర్ 13(పిసి డబ్ల్యూ న్యూస్):** నగరంలోని సీఎంఆర్ షాపింగ్ మాల్ (CMR Shopping Mall) యాజమాన్యం దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన బంపర్ డ్రా కు ముఖ్య అతిథిగా సోహన్ సింగ్ కమల్జిత్ కౌర్ కార్పొరేటర్ పాల్గొని లాటరీ పద్ధతి ద్వారా తీసిన బంపర్ డ్రాలో పెద్దపల్లి జిల్లా జూలపల్లి కు చెందిన సంపత్ యాదవ్ వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్ కు మారుతి ఆల్టో కార్ ఇవ్వడం జరిగినది.

# దసరా శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది



**రామడుగు, అక్టోబర్ 13 (పిసిడబ్ల్యూన్యూస్ ):** దసరసందర్భంగాచొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం తెలంగాణ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి జంబి ఆకు ఇచ్చిశుభాకాంక్షలు తెలియజేసిన యువ న్యాయవాది కనకం వంశీ.



# ముంబై ఇండియన్స్‌కు కొత్త కోచ్.. టీ20 వరల్డ్ కప్ విజేత వచ్చేశాడు!



ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో భారీ మార్పులు చేసింది. కొత్త ప్రధాన కోచ్‌తో పాటు బౌలింగ్ కోచ్‌ను నియమించింది. 2017 నుంచి 2022 వరకు పనిచేసిన మాజీ కోచ్ మహేలా జయవర్ధనెకు తిరిగి హెడ్ కోచ్‌గా బాధ్యతలు అందించింది.మార్క్ బౌచర్ స్థానంలో జయవర్ధనెను నియమిస్తున్నట్లు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది.47 ఏళ్ల శ్రీలంక మాజీ కెప్టెన్ మహేలా జయవర్ధనె 2022 నుంచి కూడా ముంబై ఫ్రాంచైజీలోనే కొనసాగాడు. గ్లోబల్ హెడ్ ఆఫ్ క్రికెట్‌గా ముంబై ఫ్యామిలీలోనే ఉన్నాడు. ముంబై ఇండియన్స్ న్యూయార్క్ లీగ్, ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్ తరఫున, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ముంబైకు కోచింగ్ స్టాఫ్‌గా టైటిళ్లు అందించాడు. కాగా, కోచ్‌గా మార్క్ బౌచర్ హయాంలో ముంబై జట్టులో భారీ మార్పులు సంభవించాయి.రోహిత్ శర్మకు బదులుగా హార్దిక్ పాండ్యను కెప్టెన్‌గా నియమించారు. అయితే గత సీజన్‌లో ఈ నిర్ణయం జట్టు ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపించింది. పాయింట్ల పట్టికలో ముంబై అట్టడుగన నిలిచింది. మరో రెండు వారాల్లో రిటైన్ లిస్ట్‌ను ప్రకటించినున్న నేపథ్యంలో ముంబై ఇండియన్స్ యాజమాన్యం కోచింగ్ బాధ్యతలు జయవర్ధనెకు తిరిగి అప్పగించడం గమనార్హం. కాగా, ముంబై ఫ్యామిలీలో మార్క్ బౌచర్ సభ్యుడిగా కొనసాగుతాడని ముంబై ఇండియన్స్ పేర్కొంది.

# పాక్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం..

## - ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకు బాబర్ అజామ్‌పై వేటు..!



ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో మొదటి ఇన్నింగ్స్‌లో 556 పరుగుల భారీ స్కోర్ సాధించి కూడా ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో ఓటమిపాలైన పాకిస్థాన్ రెండో టెస్టుకు సిద్ధమవుతోంది.మంగళవారం నుంచి ముల్తాన్ వేదికగానే రెండో టెస్టు ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పరువు కాపాడుకోవాలని పాకిస్థాన్ భావిస్తోంది. అందుకే జట్టు కూర్పు విషయంలో సెలక్షన్ కమిటీ చాలా సీరియస్‌గా ఉంది.ఈ క్రమంలో పాక్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్‌ను జట్టు నుంచి తప్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తొలి టెస్టు ఓటమి అనంతరం పాకిస్థాన్ టెస్టు కెప్టెన్ షాన్ మసూద్, కోచ్ గిలెస్పీ బాబర్ అజామ్‌కు మద్దతు ఇచ్చారు. కానీ సెలక్షన్ కమిటీలో మిగిలిన సభ్యులు బాబర్ అజామ్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలీందార్, ఆఖిబ్ జావెద్, అజర్ అలీలు బాబర్‌ను తప్పించాలని సిఫార్సు చేసినట్లు తెలిసింది.2022 డిసెంబర్ తర్వాత నుంచి బాబార్ అజామ్ టెస్టుల్లో కనీసం హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ముల్తాన్ వేదికగా జరిగిన ఫ్లాట్ పిచ్‌పై కూడా రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 35 పరుగులే చేశాడు. 2022 నుంచి 10 టెస్టులు ఆడిన బాబర్ 27.73 సగటుతో 527 పరుగులు చేశాడు. ఓవరాల్‌గా 55 టెస్టుల్లో 43.92 సగటుతో 3997 పరుగులు చేశాడు. కాగా, బాబర్ అజామ్ ఇటీవల పరిమిత ఓవర్ల ఫార్మాట్ కెప్టెన్సీ నుంచి కూడా తప్పుకున్నాడు.




# షాంఘై మాస్టర్స్ విజేత సిన్నర్.. ఫైనల్లో జొకోవిచ్‌పై విజయం

షాంఘై మాస్టర్స్ టైటిల్ విజేతగా జానిక్ సిన్నర్ నిలిచాడు. ఆదివారం (అక్టోబర్ 13) జరిగిన షాంఘై మాస్టర్స్‌లో నొవాక్ జొకోవిచ్‌ను 7-6 (4), 6-3 తేడాతో వరుస సెట్లలో ఓడించాడు.ప్రస్తుతం నెంబర్ 1 ర్యాంక్ లో కొనసాగుతున్న సిన్నర్ ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, యూ ఎస్ ఓపెన్ గ్రాండ్ స్లామ్స్ టైటిల్ గెలుచుకున్న సంగతి తెలిసిందే.మరోవైపు కెరీర్ లో 100 వ టైటిల్ గెలవాలని ఆశించిన 24 సార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ నోవాక్ జొకోవిచ్ కు నిరాశే ఎదురైంది. ఇప్పటివరకు టెన్నిస్ లో జిమ్మీ కానర్స్ 109 టైటిల్స్ తో ప్రధమ స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత స్విస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ 103 టైటిల్స్ తో రెండో స్థానంలో నిలిచాడు.తొలి సెట్ లో సిన్నర్ కు గట్టి పోటీ ఇచ్చినా రెండో సెట్ లో తేలిపోయాడు. ఈ ఏడాది సిన్నర్ చేతిలో ఓడిపోవడం జొకోవిచ్ కు ఇది మూడో సారి కావడం విశేషం. ఈ మ్యాచ్ లో సిన్నర్ మొత్తం ఎనిమిది ఏస్‌లు, 22 విన్నర్లు కొట్టాడు. మరోవైపు జొకోవిచ్ నాలుగు ఏస్‌లు, 12 విన్నర్లు కొట్టాడు. జొకోవిచ్ కు సిన్నర్ ఒక్క బ్రేక్ పాయింట్ ఛాన్స్ కూడా ఇవ్వలేదు.



# సంజు గురించి గంభీర్ ఆనాడే చెప్పాడు: ఆకాశ్ చోప్రా

ఇంటర్నెట్ డెస్క్: ఉప్పల్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమ్‌ఇండియా రికార్డు విజయాన్ని సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.భారత బ్యాటర్ల విజృంభణ, మరీ ముఖ్యంగా సంజు శాంసన్ వీరోచిత ఇన్నింగ్స్(111, 47 బంతుల్లో)తో భారత్ 297 పరుగుల స్కోర్ చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా, భారత బౌలర్ల దూకుడు ప్రదర్శనతో 164 పరుగులకే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో సంజు నాక్ గురించి భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. అతడు గొప్ప బ్యాటర్ అని నాలుగేళ్ల క్రితం భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన ట్వీట్‌ను క్రికెట్ అభిమానులకు గుర్తు చేశాడు.'సంజు ఇన్నింగ్స్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. తన అద్భుత ప్రదర్శనతో అభిమానులను అబ్బుర పరిచాడు. సంజు 'ఒక గొప్ప వికెట్ కీపర్ మాత్రమే కాదు.. గొప్ప బ్యాటర్ కూడా' అని గంభీర్ నాలుగేళ్ల క్రితం సంజుని ఉద్దేశించి ట్వీట్ చేశాడు. అయితే నీ కెరీర్‌కి గౌతీ ట్వీట్‌నే స్ఫూర్తిగా తీసుకుని మంచి ప్రదర్శనలు ఇస్తూ ఉండు అని నేను సంజుని ఇంటర్వ్యూ చేసినప్పుడు చెప్పాను.సంజుకి గంభీర్ పెద్ద అభిమాని. ఇప్పుడు అతడికి బ్యాటింగ్‌కి మరోసారి ఫిదా అయి ఉంటాడు. గంభీర్ తన ట్వీట్‌ని సంజు నిజం చేయాలనే ఉద్దేశంతోనే ఇన్ని రోజులు ఎదురుచూశాడు. లెగ్ స్పిన్నర్ రిషద్ వేసిన పదో ఓవర్లో ఐదు సిక్స్‌ల ప్రదర్శన చూడటానికి రెండు కళ్లు సరిపోలేదు. కెరీర్‌లో వరుస వైఫల్యాలను ఎదుర్కొంటున్నప్పటికీ భారత జట్టు మేనేజ్‌మెంట్ సంజుకి మద్దతుగా నిలిచింది. కెప్టెన్, కోచ్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని శాంసన్ వృథా చేయలేదు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పడుతున్న ఈ నేపథ్యంలో సంజు సెంచరీ చేయడం సానుకూల అంశం' అని సంజుని ప్రశంసించాడు ఆకాశ్. ఇదిలా ఉండగా, 47 బంతుల్లో 111 పరుగులు చేసి టీ20 క్రికెట్‌లో సెంచరీ సాధించిన తొలి వికెట్ కీపర్-బ్యాటర్‌గా నిలిచాడు శాంసన్. టీ20ల్లో మొదటి సెంచరీ సాధించిన అతడు.. రోహిత్‌శర్మ తర్వాత వేగవంతమైన (40 బంతుల్లో) శతకం చేసిన భారత బ్యాటర్‌గా ఘనతను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

# టీ20 వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్

మహిళల టీ20 ప్రపంచకప్-2024 నుంచి మరో జట్టు నిష్క్రమించింది. గ్రూప్-బి నుంచి బంగ్లాదేశ్ జట్టు ఎలిమినేట్ అయ్యింది. నిన్న సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓడటంతో బంగ్లాదేశ్ ఇంటిబాట పట్టింది.ఈ గ్రూప్ నుంచి స్కాట్లాండ్ ఇదివరకే ఎలిమినేట్ అయ్యింది.సౌతాఫ్రికా, బంగ్లాదేశ్ మ్యాచ్ విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. శోభన మోస్తరి (38), నిగార్ సుల్తానా (32 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో మారిజన్ కాప్, డెర్క్‌సెన్, మ్లాబా తలో వికెట్ పడగొట్టారు.అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సౌతాఫ్రికా.. తంజిమ్ బ్రిట్స్ (42) రాణించడంతో 17.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. అన్నెకె బోష్ (25) ఓ మోస్తరు పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫహిమా ఖాతూన్ రెండు వికెట్లు పడగొట్టగా.. రితే మోనీ ఓ వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో సౌతాఫ్రికా అగ్రస్థానానికి (గ్రూప్-బి పాయింట్ల పట్టికలో) చేరుకుంది. వెస్టిండీస్, ఇంగ్లండ్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.



# సెంచరీ చేజార్చుకున్న రుతురాజ్



రంజీ ట్రోఫీ 2024లో భాగంగా జమ్మూ అండ్ కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మహారాష్ట్ర కెప్టెన్, టీమిండియా ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు.ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో రుతు 86 పరుగులు చేసి ఔటయ్యాడు. ఓ పక్క రుతురాజ్ సెంచరీ చేజార్చుకోగా సహచరుడు సిద్దేశ్ వీర్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.మూడో రోజు టీ విరామం సమయానికి మహారాష్ట్ర స్కోర్ 3 వికెట్ల నష్టానికి 221 పరుగులుగా ఉంది. సిద్దేశ్ వీర్ (100), అంకిత్ బావ్నే (9) క్రీజ్‌లో ఉన్నారు. మహారాష్ట్ర ఇన్నింగ్స్‌లో ముర్తజా ట్రంక్‌వాలా (0), సచిన్ దాస్ (10) నిరాశపరిచారు. జమ్మూ అండ్ కశ్మీర్ బౌలర్లలో రసిక్ దార్ సలామ్ రెండు వికెట్లు పడగొట్టగా.. యుద్ధ్‌వీర్ సింగ్ చరక్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం మహారాష్ట్ర జమ్మూ అండ్ కశ్మీర్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ కంటే 298 పరుగులు వెనుకపడి ఉంది.అంతకుముందు జమ్మూ అండ్ కశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 519 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభమ్ ఖజూరియా డబుల్ సెంచరీతో (255), శివాంశ్ శర్మ (106 నాటౌట్) అజేయ సెంచరీతో విజృంభించారు. వీరిద్దరు మినహా జమ్మూ అండ్ కశ్మీర్ ఇన్నింగ్స్‌లో ఎవ్వరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. శుభమ్ పుండిర్ 37, డోగ్రా 30, ఆబిద్ ముస్తాక్ 29 (నాటౌట్) పరుగులు చేశారు. మహారాష్ట్ర బౌలర్లలో హితేశ్ వలుంజ్ 4 వికెట్లు పడగొట్టగా.. అర్షిన్ కులకర్ణి, ముకేశ్ చౌదరీ, రజినీష్ గుర్బానీ తలో వికెట్ దక్కించుకున్నారు.

# బంగ్లా సిరీస్‌పై గంభీర్ ఏకవాక్య ఎక్స్ పోస్టు

ఇంటర్నెట్‌డెస్క్: బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌పై టీమ్ ఇండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏకవాక్య ఎక్స్ పోస్టు పెట్టాడు. టెస్టు, టీ 20 ఫార్మాట్లలో టీమ్ ఇండియా ఏకపక్షంగా విజయం సాధించిన విషయం తెలిసిందే.దీనిపై గౌతీ ఎక్స్ వేదికగా 'ఏ టూర్ డె ఫోర్స్!' అని ట్రోఫీ స్వీకరణ ఫొటోను పోస్టు చేశాడు. అద్భుతమైన ప్రతిభతో ఏదైనా లక్ష్యాన్ని ఇలా అభివర్ణిస్తారు.ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచిన ఆల్‌రౌండర్ పాండ్యా కూడా కోచ్, కెప్టెన్ పాత్రను ప్రశంసించాడు. వారు తనకు మైదానంలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని పేర్కొన్నారు. టీ20 ఫార్మాట్‌లో భారత్ వరుసగా రెండో క్లీన్‌స్వీప్ చేసింది. గౌతమ్ గంభీర్ - సూర్యకుమార్ కాంబినేషన్‌లో ఇది రెండోది కావడం గమనార్హం. ఇటీవల శ్రీలంకను అక్కడి మైదానాల్లోనే 3-0తో భారత్ ఓడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బంగ్లాను కూడా చిత్తు చేసేసింది. అయితే, ఈ జోడీకి ముమ్ముందు కఠిన సవాల్ ఎదురుకానుంది. దక్షిణాఫ్రికాతో వచ్చే నెల తొలి వారం నుంచి ఐదు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. అంతకుముందు అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది.





# శ్రద్ధాకపూర్ ప్రేమలో పడ్డారా..? వైరల్‌గా మారిన నటి రీసెంట్ కామెంట్స్

ఇంటర్నెట్‌డెస్క్: 'స్త్రీ 2'తో ఇటీవల విజయాన్ని అందుకున్నారు బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ఈ ఆనందంలోనే ఆమె వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు.తాజాగా ఓ ఆంగ్ల మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "భాగస్వామితో విలువైన సమయాన్ని గడిపేందుకు నేను ఇష్టపడతా. అతనితో కలిసి సినిమాలు చూడటం, డిన్నర్‌కి వెళ్లడం, ప్రయాణం చేయడం వంటి పనులు నాకెంతో ఇష్టం. పెళ్లి చేసుకున్నామా? లేదా? అనే దాని కంటే.. సరైన వ్యక్తితో జీవితాన్ని కొనసాగిస్తున్నామా? లేదా అనేది ఎంతో ముఖ్యం" అని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.బాలీవుడ్ సినీ రచయిత రాహుల్‌తో శ్రద్ధాకపూర్ రిలేషన్‌లో ఉందంటూ ఎంతోకాలం నుంచి వార్తలు వస్తున్నాయి. ఆయా కథనాలకు మరింత బలం ఇచ్చేలా వీరిద్దరూ కలిసి పలు పార్టీలకు హాజరైన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల ఇన్‌స్టాలో రాహుల్‌ను అన్‌ఫాలో చేశారు శ్రద్ధాకపూర్. దీంతో ఈ జంట విడిపోయిందని పలువురు భావించారు. ఈ క్రమంలోనే శ్రద్ధాకపూర్ చేసిన తాజా వ్యాఖ్యలు సినీ ప్రియుల దృష్టిని ఆకర్షించాయి. ఆమె చెబుతుంది రాహుల్ గురించేనని కొంతమంది.. కాదు వేరే వ్యక్తి గురించి అని కొంతమంది అనుకుంటున్నారు.'స్త్రీ 2' విషయానికి వస్తే.. రాజ్‌కుమార్ రావు, శ్రద్ధాకపూర్ జంటగా నటించిన చిత్రమిది. 2018లో వచ్చిన 'స్త్రీ' చిత్రానికి సీక్వెల్‌గా ఇది తెరకెక్కింది. అమర్ కౌశిక్ దర్శకుడు. ఆగస్టు 15న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. దాదాపు రూ.800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులో ఉంది.

# నచ్చితే చేయండి.. లేకపోతే లేదు: అనన్య నాగళ్ల అసహనం

**ఇంటర్నెట్‌డెస్క్:** తాను షేర్ చేసిన ఓ వీడియోకు వస్తోన్న విమర్శలపై నటి అనన్య నాగళ్ల స్పందించారు. ఎందుకింత నెగటివిటీ అంటూ తన అసహనాన్ని వ్యక్తంచేశారు."ప్లాస్టిక్ వాడకం తగ్గించమని ఇటీవల నేనొక వీడియో షేర్ చేశా. దాన్ని కొందరు తప్పుబట్టారు. విమర్శలు చేశారు. చిన్న విషయం చెప్పా. నచ్చితే చేయండి.. లేకపోతే లేదు. ఎందుకింత నెగటివిటీ?" అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది.సోషల్‌మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే అనన్య.. ఇటీవల ఓ వీడియో షేర్ చేశారు. ఇందులో ఆమె స్ట్రా సాయం లేకుండా కొబ్బరిబొండాం నీళ్లు తాగుతూ కనిపించారు. "సాధారణంగా నేను స్టీల్ స్ట్రా వెంట తెచ్చుకుంటాను. అది లేని పక్షంలో ఈ విధంగా కొబ్బరినీళ్లు తాగుతా. ప్లాస్టిక్ వాడకాన్ని కాస్త తగ్గిద్దాం. చిన్న చిన్న పనులే పెద్ద మార్పులకు శ్రీకారం చుడతాయి" అని రాసుకొచ్చారు. దీనిని చూసిన పలువురు నెటిజన్లు ఆమె అభిప్రాయాన్ని తప్పుబట్టారు. "మీ పక్కన ఉన్న ఆవిడకు ముందు చెప్పండి. ఆమె స్ట్రాతో తాగుతున్నారు" అని కామెంట్స్ చేశారు. తెలుగు అమ్మాయి అనన్య నాగళ్ల 2019లో విడుదలైన 'మల్లేశం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తొలి చిత్రంతోనే ఆదరణ సొంతం చేసుకున్నారు. 'ప్లే బ్యాక్', 'వకీల్‌సాబ్', 'శాకుంతలం', 'మళ్ళీ పెళ్లి' వంటి చిత్రాల్లో నటించారు. ఆమె నటించిన 'పొట్టేల్' విడుదలకు సిద్ధంగా ఉంది. అక్టోబర్ 25న విడుదల కానుంది.



# తగ్గితే తప్పేంటంటున్న బుట్టబొమ్మ..! ఇంకా పూజ కష్టాలు తీరలేదా..?



ఆ మధ్య సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో సూపర్ ఫామ్‌లో కనిపించిన పూజా హెగ్డే సడన్‌గా స్లో అయ్యారు. అవకాశాలు తగ్గిపోవటం, వచ్చిన అవకాశాలు కూడా చేజారిపోవటంతో అమ్మడి కెరీర్ కష్టాల్లో పడింది.మళ్లీ ఇప్పుడిప్పుడే తిరిగి ఫామ్‌లోకి వస్తున్న ఈ బ్యూటీ, అప్ కమింగ్ ల విషయంలో బిగ్ డెసిషన్ తీసుకున్నారు. ఈ నిర్ణయం అమ్మడికి అవకాశాలు తెచ్చిపెడుతోంది.రాధేశ్యామ్ రిలీజ్‌కు ముందు కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్నారు పూజా హెగ్డే. కానీ ఆ ఫెయిల్యూర్ అరవింద ఆశలు ఆవిరి చేసేసింది.రాధేశ్యామ్ సూపర్ హిట్ అయితే పాన్ ఇండియా హీరోయిన్‌గా బిజీ అవ్వొచ్చని భావించిన బుట్టబొమ్మకు షాక్ తగిలింది. భారీ ఆశలు పెట్టుకున్న భాయ్ మూవీ కూడా బాక్సాఫీస్ దగ్గర దారుణంగా ఫెయిల్ అయ్యింది.దీంతో నార్త్‌లోనూ పూజ కెరీర్‌కు బ్రేకులు పడ్డాయి. కెరీర్ కష్టాల్లో ఉన్న టైమ్‌లో నార్త్‌లో దేవా అవకాశం రావటంతో ఊపిరి పీల్చుకున్నారు బుట్టబొమ్మ. తాజాగా సౌత్‌లో కూడా క్రేజీ ఆఫర్స్ పూజ హెగ్డే కిట్టీలో చేరుతున్నాయి.సూర్య హీరోగా కార్తీక్ సుబ్బరాజ్ రూపొందిస్తున్న లో పూజానే హీరోయిన్‌గా ఫిక్స్ చేసింది యూనిట్. దళపతి విజయ్ చివరి లోనూ ఈ బ్యూటీనే హీరోయిన్‌గా ఫిక్స్ అయ్యింది. వరుస అవకాశాలతో పూజ బిజీ అవ్వటం వెనుక బిగ్ స్ట్రాటజీ ఉందన్న టాక్ వినిపిస్తోంది.గతంలో భారీ పారితోషికం అందుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు కమిట్ అవుతున్న ల పేమెంట్ విషయంలో మాత్రం చూసీ చూడనట్టుగా ఉంటున్నారట. అందుకే పూజను హీరోయిన్‌గా తీసుకునేందుకు ఇంట్రస్ట్ చూపిస్తున్నారు మేకర్స్.

# విదేశీ అమ్మాయిని.. హిందీ రాదనుకున్నారు!



బాలీవుడ్ బ్యూటీ అదా శర్మ తొలిసారి కెమెరా ముందు నటించిన చిత్రం 1920. ఈ హారర్ చిత్రంతోనే ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ మూవీ చిత్రీకరణ సమయంలో చాలామంది తనను చూసి విదేశీ నటి అనుకున్నారట! తాజాగా ఈ విషయాన్ని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. '1920 సినిమా షూటింగ్ ఎక్కువ భాగం లండన్‌లోనే జరిగింది.విదేశీ అమ్మాయి అనుకున్నారు అక్కడ ఎండ అనేదే లేదు. దానికి తోడు విపరీతమైన చలి. అప్పుడు నేను బ్లూ లెన్స్ పెట్టుకున్నాను. నన్నలా చూసి చాలామంది నేను విదేశీ అమ్మాయి అనుకున్నారు. నాకసలు హిందీయే రాదని అభిప్రాయపడ్డారు. చాలాకాలం అదే భ్రమలో ఉండిపోయారు. కానీ నేను భారతీయురాలినే, నాకు హిందీ వచ్చు అని ఏనాడూ క్లారిటీ ఇవ్వాలనిపించలేదు.సోషల్ మీడియ్లా తెలీదుపైగా అప్పట్లో సోషల్ మీడియా అంటేనే అంతగా తెలియదు. ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా లేను' అని చెప్పుకొచ్చింది. ఇకపోతే అదా నటించిన రీటా సాన్యల్ వెబ్ సిరీస్ హాట్‌స్టార్‌లో అక్టోబర్ 14 నుంచి ప్రసారం కానుంది.

# 'దేవర' @ 500 కోట్లు.. మేకర్స్ పోస్ట్




**హైదరాబాద్:** ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ తెరకెక్కించిన చిత్రం 'దేవర' . ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది.16 రోజుల్లోనే ఈ సినిమా రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. దీనిపై అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన 'దేవర'లో ఎన్టీఆర్.. వర, దేవర అనే రెండు పాత్రల్లో కనిపించారు. జాన్వీకపూర్ కథానాయిక. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషించారు. సెప్టెంబర్ 27న విడుదలైంది. ఎన్టీఆర్ వన్ మ్యాన్ షో అని అందరూ ప్రశంసించారు. దీనికి కొనసాగింపుగా 'దేవర 2' రానున్న విషయం తెలిసిందే. సీక్వెల్‌పై ఇటీవల కొరటాల శివ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పార్ట్ 1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు . ఎన్టీఆర్ మాట్లాడుతూ.. మొదటి భాగం విజయం సాధించడంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే పార్ట్ 2 అద్భుతంగా ఉంటుందని నటుడు శ్రీకాంత్ తెలిపారు.